# పెద్దల యొక్క పాత్ర

క్రొత్త నిబంధన సంఘంలో పెద్దలున్నట్టు ప్రతి ఒక్కరు అంగీకరిస్తారు (అపో. 11:30; 14:23; 15:6; ఫిలిప్పీ. 1:1; తీతు 1:5; 1 పేతురు 5:1–5). అయినప్పటికి, వారి పనిని గూర్చి ప్రతి ఒక్కరు అంగీకరించరు. మనము క్రొత్త నిబంధనను అనుసరించి నట్లయితే, స్థానిక సంఘంలో పెద్దలయొక్క పని లేక పాత్ర ఏమైయుంది? పరిశుద్ధాత్మ పెద్దలను రూపొందిస్తాడు. అపో. 20:28 యిలా అంటుంది: "దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు, మీమట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి." ఆయన వారికి ఏ పని అప్పగించాడు, ఆ పనిని వారు ఎలా జరిగించాలని ఆయన ఎదురు చూస్తున్నాడు?

## పెద్దలు ఏమి చేస్తారు?

ఒక పెద్ద కంపెనీలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఎలా పని చేస్తారో, పెద్దలు అలాగే చేస్తారని ఈ నవయుగంలో మనం తరచుగా అలోచిస్తూ ఉంటాం. ప్రభువు ఉద్దేశించింది యిదేనా క్రొత్త నిబంధనలో పెద్దలకు ఏ పనులు అప్పగింపబడ్డాయి?

### మొదటిగా, పెద్దలు నమ్మకస్థులుగా నిలిచియుండాలి?

"ఆ యావత్తుమందను గూర్చియు, మీమట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడని" పౌలు ఎఫెసు సంఘపు పెద్దలకు తెలియజేశాడు (అపో. 20:28; NRSV). వారి మొదటి బాధ్యత పాపంనుండి వేరుగా ఉండి, విశ్వాసంలో ఉండాలి. వారు దాన్ని గ్రహించినప్పుడు యిది ప్రత్యేకించి ప్రాముఖ్యమైయుంటుంది. 1 పేతురు 5:3 ప్రకారం పెద్దలు ప్రాథమికంగా తమ మాదిరిచేత నడిపించాలి.

హెబ్రీ. 13లో రెండు వచనాలను గమనించు. "మీపైన నాయకులుగా ఉన్నవా ... మాటవిని, వారికి లోబడియుండుడి" అని హెబ్రీ.13:17 అంటుంది, అయితే 7వ వచనం యిలా అంటుంది: "మీకు దేవుని వాక్యము బోధించి, మీపై నాయకులుగా ఉన్నవారిని జ్ఞాపకము చేసికొని, వారి ప్రవర్తన ఫలమును శ్రద్ధగా తలంచుకొనుచు, వారి విశ్వాసమును అనుసరించుడి." ఈ రెండు వచనాల్లో ఉన్న ఒక వ్యత్యాసం ఎలా కన్పిస్తుందంటే – 7వ వచనంలోని నాయకులు

యింతకుముందే చనిపోయినట్టున్నారు, 17వ వచనంలోని వారైతే బ్రతికియున్నారు. అలాగైనట్లయితే, సాక్షికంగా కనీసం అదేమంటుందంటే, నాయకుడుగా, ఒక పెద్ద, "అతన్ని జ్ఞాపకం చేసికో … అతని విశ్వాసాన్ని అనుకరించు" అనునట్టి ఒక మాదిరిని వారి వెనుక విడిచి వెళ్లవలసియుంటుంది.

*రెండవది, పెద్దలు నడిపించే బాధ్యతకు అప్పగింపబడ్డారు.* పెద్దలకు వినియోగింపబడిన పదాలన్నీ – "పెద్ద," "అధ్యక్షుడు" (బిషప్), "పాస్టర్," మరియు, "కాపరి" అనేవి నాయకత్వాన్ని సూచిస్తాయి. పాత నిబంధనలోని రాజులు కాపరులుగా భావింపబడ్డారు. క్రొత్త నిబంధనలోను పాత నిబంధనలోను ప్రభువు కాపరిగా పిలువబడ్డారు. పాత నిబంధన కాలంలోని పెద్దలు నాయకులుగా గుర్తింపబడ్డారు. క్రొత్త నిబంధన యుగంలో గ్రీకు, యూదా సమాజాలలో పెద్దలుగా గుర్తింపబడ్డారు.

కొన్ని లేఖన భాగాలు పెద్దలు సంఘాన్ని "ఏలు" నట్లు ఉపదేశిస్తాయి. 1 తిమోతి 5:17 యిలా అంటుంది: "బాగుగా పాలనచేయు పెద్దలను, విశేషముగా వాక్యమందును ఉపదేశమందును ప్రయాసపడువారిని, రెట్టింపు సన్మానమునకు పాత్రులుగా ఎంచవలెను." KJVలో "మీ మీద ఏలుబడి కలిగిన వారిని" అని హెబ్రీ. 13:7 అంటుంది (NRSV: "మీ నాయకులు" అంటుంది). సంఘ సభ్యులు వారి నాయకులకు లోబడియుండాలి (పెద్దలకు, అని చెప్పవచ్చు): "మీ నాయకుల మాట విని వారికి లోబడియుండుడి" (హెబ్రీ. 13:17ను; 1 పేతురు 5:5తో పోల్చు).

ఈ లేఖన భాగముల యొక్క ప్రాముఖ్యత ఏమి? ప్రాథమికంగా, సంఘాన్ని నడిపించే బాధ్యత పెద్దలకు యివ్వబడిందని ఈ లేఖనాల భావమైయుంది. యోగ్యతలు లోపించిన, ఆత్మసంబంధంగా తక్కువైనవారు నడిపించేలా పెద్దలు నాయకత్వపు బాధ్యతనుండి తొలిగి పోకూడదు; నాయకత్వం లేనిదిగా సంఘాన్ని తొలిగి పోనియ్యకూడదు.

పెద్దలు నడిపించాలనే వాస్తవానికి, ఒక బాస్ ఏలినట్టుగా కాని, సైన్యంలోని సార్జెంటు ఏలినట్టుగా గాని, బోర్డ్ ఆఫ్ డెరెక్టర్స్ ఏలినట్టుగాని అర్థం కాదు. గ్రీకు పదానికి నియంత్రత్వపు నాయకత్వమని భావించినా, – "బిషప్" (అధ్యక్షుడు) లేక "పైవిచారణ" (*episkopos*) చేయువాడు – అనే దానికి తప్పక అలాటి భావము ఉండనవసరం లేదు. ఆ పదం యొక్క క్రియారూపానికి "లక్షపెట్టు" అని భావం.

*మూడవది, అబద్ధ బోధకులనుండి పెద్దలు మందను కాపాడాలి.* తమ్మును గూర్చియు, మందను గూర్చియు జాగ్రత్తగా ఉండాలని ఎఫెసుకు చెందిన సంఘపెద్దలకు తెలిపిన తరువాత, పౌలు వారిని యిలా హెచ్చరించాడు, "నేను వెళ్లిపోయిన తరవాత క్రూరమైన తోడేళ్లు మీలో ప్రవేశించుననని నాకు తెలియును: వారు మందను కనికరింపరు. మరియు శిష్యులను తమ వెంట ఈడ్చుకొని పోవలెనని వంకర మాటలు పలుకు మనుష్యులు మీలోనే బయలుదేరుదురు" (అపొ. 20:29, 30). అలాటి తోడేళ్లనుండి మందను కాపాడే బాధ్యత వాస్తవంగా పెద్దలదే. తీతు 1:9–11లో పౌలు యిలా అన్నాడు: పెద్ద "హితబోధ విషయమై జనులను హెచ్చరించుటకును, ఎదురాడువారి మాట ఖండించుటకును శక్తిగలవాడగునట్లు, ఉపదేశమును అనుసరించి నమ్మదగిన బోధను గట్టిగా చేపట్టుకొనువాడునై యుండవలెను." ఎందుకనగా, "అనేకులు, విశేషముగా సున్నతి

సంబంధులును, అవిధేయులును వదరుబోతులును మోసపుచ్చువారునై యున్నారు. వారి నోళ్లు మూయింపవలెను." పెద్దలకున్న పనిలో అబద్ధ బోధకులనుండి సంఘాన్ని కాపాడడమనేది అతి ప్రాముఖ్యమైన పనియైయుంది. ఎక్కువ సంఘటనలలో పెద్దలు మాదిరివలనను, ప్రేమతో వెంటాడుటవలనను, తలంపు పుట్టించడంవలనను నడిపిస్తారు. ఎలాగైన, అబద్ధ బోధకుల విషయమైతే, పెద్దలకు సంపూర్ణమైన బాధ్యత ఉంటుంది. అబద్ధ బోధకులు మందను తప్పుదారి పట్టించే అవకాశమున్నప్పుడు, పెద్దలు సత్యముపట్ల నిలిచి సాధ్యమైనంతవరకు చట్టపరమైన, నైతికమైన ప్రతి మేలైన చర్యను తీసికొని ఆ అబద్ధ బోధకులనుండి మందను కాపాడాలి.

*నాల్గవది, పెద్దలు మందకు కాపరులుగా పని చేయాలి.* ఎఫెసీ. 4:11లో వారు "కాపరులు" లేక "పాష్టర్స్" అని పిలువబడ్డారు. దేవుని సంఘమును కాయుడి అని అపొ. 20:28లోను (NRSV) మరియు "దేవుని మందను కాయుడి" అని 1 పేతురు 5:2లోను వారు చెప్పబడ్డారు.

"మందను కాయడంలో చేయవలసినదేమి?" అబద్ధ బోధకులనుండి కాపాడుటతో పాటు, ఉపదేశముతో పోషించటం లేక వారు బోధింపబడేలా చూడ్డం మరియు మొదలగునవి.

"మందను కాయడం" యొక్క భావాన్ని గ్రహించడానికి, మనము ప్రాచీన గొర్రెల కాపరులను చిత్రించుకోవాలి. నేడు, మోటర్‌సైకిల్సు లేదా కుక్కల చేతగాని మనుష్యులు గొర్రెలను గుంపుగా కూడ్చుతారు. క్రొత్త నిబంధన యివ్వబడుతున్న దినాలలో తూర్పు ప్రాంతములందు అలాగుండేది కాదు! మంచి గొర్రెల కాపరిని, అతని గొర్రెలకును ఉండే సంబంధాన్ని చిత్రించుకొనడానికి, లూకా15:3–7ను ఆలోచించు: పోగొట్టుకొనిన గొర్రెను కనుగొనడానికి కొంత ఖర్చుతో అతడు వెళ్లియుండాడనడానికి సందేహం లేదు. యోహాను10:1–17ను ఆలోచించు: గొర్రెల మంచి కాపరి తన గొర్రెలను పేరు పెట్టి పిలుస్తాడు ... వాటిని నడిపిస్తాడు ... వాటిని ఎరిగి యుంటాడు. కీర్తనలు 23ను ఆలోచించు: తమ కాపరిని బట్టి గొర్రెలు, "నాకు లేమి కలుగదు" అని అంటాయి. గొర్రెలు లేమిలో ఉండనవసరంలేదు ఎందుకంటే కాపరి వాటికి కావలసిన దానిని అనుగ్రహిస్తాడు.

ఇశ్రాయేలులోని దుష్టులైన కాపరులకు దీనికి ఉన్న తారతమ్యాన్ని (రాజులు, యువరాజులు, అబద్ధ ప్రవక్తలవంటి నాయకులు) యెహెజ్కేలు 34:2–6లో వర్ణించబడ్డాయి చూడు:

> "... నరపుత్రుడా, ఇశ్రాయేలీయుల కాపరులను గూర్చి ఈ మాట ప్రవచింపుము, ఆ కాపరులతో ఇట్లనుము, 'ప్రభువగు యెహోవా సెలవిచ్చినదేమనగా, "తమ కడుపు నింపుకొను ఇశ్రాయేలీయుల కాపరులకు శ్రమ; కాపరులు గొఱ్ఱెలను మేపవలెను గదా. మీరు క్రొవ్విన గొఱ్ఱెలను వధించి క్రొవ్వును తిని బొచ్చును కప్పుకొందురు గాని గొఱ్ఱెలను మేపరు, బలహీనమైన వాటిని మీరు బలపరచరు, రోగముగల వాటిని స్వస్థపరచరు, గాయపడిన వాటికి కట్టుకట్టరు, తోలివేసిన వాటిని మరల తోలుకొనిరారు, తప్పిపోయిన వాటిని వెదకరు, అది మాత్రమేగాక కఠినమనస్కులై బలత్కారముతో

వాటిని ఏలుదురు. కాబట్టి కాపరులు లేకయే అవి చెదరిపోయెను, చెదరిపోయి సకల అడవి మృగములకు ఆహారమాయెను. నా గొఱ్ఱెలు పర్వతములన్నిటి మీదను ఎత్తయిన ప్రతి కొండమీదను తిరుగులాడు చున్నవి, నా గొఱ్ఱెలు భూమియందంతట చెదరిపోయినను వాటిని గూర్చి విచారించువాడొకడును లేడు, వెదకువాడొకడును లేడు." ' "

*అయిదవది, పెద్దలు మందయొక్క ఆత్మలను కాయువారైయున్నారు.* హెబ్రీ. 13:17యిలా అంటుంది: "మీపైని నాయకులుగా ఉన్నవారు లెక్క ఒప్పచెప్పవలసిన వారివలె మీ ఆత్మలను కాయుచున్నారు; వారు దుఃఖముతో ఆ పని చేసినయెడల మీకు నిష్ప్రయోజనము గనుక దుఃఖముతో కాక, ఆనందముతో చేయునట్లు వారి మాట విని, వారికి లోబడియుండుడి." పెద్దలను సూచించే ఏ గ్రీకు పదమూ యిక్కడ ఉపయోగింపబడలేదు; కాని స్థానిక సంఘ నాయకుడుగా యింకా ఎవడును ప్రత్యేకించి చెప్పబడలేదనే దృష్టినిబట్టి, "నాయకులనే" పద ప్రయోగంచేత "పెద్దలు" సూచింపబడినట్టు కన్పిస్తుంది. "నాయకుల" లేక "పెద్దల" యొక్క పని, ఈ లేఖన భాగంలో, లెక్క ఒప్పచెప్ప వలసిన వారివలే ఆత్మలను కాయడం.

ఈ ఆజ్ఞలో గొప్ప బాధ్యత గుప్తమైయుంది. సభ్యుడుగా ఉన్న ఒకని సమాధిపెట్టిని ఒక పెద్ద దాటునప్పుడు, "ఈ సహోదరుడు (సహోదరి) పరలోకం వెళ్లతాడనే అభయంతో నేను చేయగలిగిందంతా చేశానా?" అని పెద్ద తన్ను తాను అడుక్కోవాలని ఒక సువార్తికుడు అన్నాడు. పైగా, ఈ ఆజ్ఞలో నేను ప్రత్యేకమైన బాధ్యత యొక్క పరిధి గుప్తమైయుంది. ఇతరులను క్రీస్తులోనికి తెచ్చుటలో పెద్దలు పనికలిగి యుండవలసియున్నా, యింతక ముందు సహవాసంలో ఉన్నవారిపట్ల వారికి ప్రాథమిక బాధ్యత ఉంది. వారి ప్రయాసలను వారు అక్కడ కేంద్రీకృతం చేయవలసి యుంటుంది.

*ఆరవది, సువార్తికులు ఉపదేశకులతో కలిసి, పెద్దలు సంఘం బలపడేలా ప్రతి సభ్యుని సేవచేసేవాడిగా సామర్థ్యం కలిగించాలి.* ఇది ఎఫెసీ. 4:13 యొక్క సందేశమై యుంది: "పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను ఉపదేశకులనుగాను నియమించెను." గనుక, పెద్ద యొక్క (లేక సువార్తికుని యొక్క లేక ఉపదేశకుని యొక్క) పరిమాణం సేవించడానికి తానేమి చేస్తున్నాడనేది కాదుగాని, తాను నడిపించే సభ్యుడు సేవ చేస్తున్నాడా, మరి ప్రత్యేకంగా, అతడు సేవచేసేలా అతనికి సహాయపడ్డాడా అనేదే.

## పెద్దల నాయకత్వానికి స్థానిక సంఘం ఎలా బదులివ్వాలి?

హిత నాయకత్వాన్ని సంఘ సభ్యులు యిష్టపూర్వకంగా వెంబడించాలి. పెద్దలకు సంగతులు చెప్పిన తరువాత, పేతురు యిలా రాశాడు, "చిన్నలారా, మీరు పెద్దలకు లోబడియుండుడి" (1 పేతురు 5:5). సంఘంలో "పదవిగల వారుగా" తాను పెద్దలను సంభోదించుతూ ఉండగా, చిన్నలారా అని యౌవనులను సంభోదించడంలో స్థానిక సంఘంలో ఉన్న ప్రతి ఒక్కరితో అతడు మాట్లాడియుండనగును. హెబ్రీ. 13:17లో "మీ

పెద్దల మాట విని వారికి లోబడియుండుడని" క్రైస్తవులు చెప్పబడ్డారు.

పెద్దలను సభ్యులు సంతోషంతో ఎందుకు వెంబడించాలి? మొదటిగా, ఆ పనికి ఈ మనుష్యులు ప్రత్యేకంగా యోగ్యత పొందియున్నారు (1 తిమోతి 3; తీతు 1). ఆ యోగ్యతలు గలవారు అనుసరించడానికి పాత్రులే. రెండవదిగా, పెద్దలను తమ "పదవియందు" నిలపడంలో స్థానిక సంఘానికి సహజంగానే స్వరం ఉంటుంది (కొందరు ఎందుకు యోగ్యులు కాదో చెప్పే అధికారం సంఘానికి ఉంటుంది). మూడవది, పరిశుద్ధాత్మ వారిని అధ్యక్షులనుగా చేశాడు (అపొ. 20:28). పరిశుద్ధాత్మ ప్రేరేపణతో కూడిన వాక్యంలోని హెచ్చరికలననుసరించి (బోధననుసరించి) పెద్దలుగా ఉండునట్లు మనుష్యులను ఏర్పరచుకొన్న తరువాత, వారు ఆ పనికి దైవీకంగానే నియమించబడ్డారు.

స్థానిక సంఘము పెద్దలను సన్మానించాలి. పౌలు యిలా వ్రాశాడు: "బాగుగా పాలనచేయు పెద్దలను, విశేషముగా వాక్యమందును ఉపదేశమందును ప్రయాసపడువారిని, రెట్టింపు సన్మానం" (1 తిమోతి 5:17). వారి పనికి జీతం పుచ్చుకొనడం "రెట్టింపు సన్మానంలో" యిమిడియున్నట్టు తేటగా తెలియజేస్తుంది. జీతం పొందడంతో, జీతము రెండవ సన్మానమైతే, మొదటిది వారి శీలాన్ని బట్టిన్నీ, వారి పని యొక్క ప్రాముఖ్యతను బట్టి యిష్టపూర్వకంగా యివ్వబడేదై యుంటుంది.

క్రైస్తవులు వెంటాడుటలో పేదలుగా ఉండకుండా చూచుకోవాలి. చెడ్డ నాయకత్వం మీద సంఘంయొక్క లోపాలున్నట్టు సాధారణంగా మనం నిందిస్తాం. పేద నాయకత్వం అని మనం గుర్తించేది కొన్ని సార్లు పేద "అనుసరించడం" అయ్యుండే వీలుంటుంది: పెద్దలు వారి పనులను నెరవేర్చుకొంటున్నారు, సభ్యులు నిష్కారణంగా వెంబడించడానికి నిరాకరిస్తున్నారు!

## పెద్దలు ఎలా నడిపించాలి?

పెద్దలు సంఘాన్ని నడిపించాలి, సంఘం పెద్దలను వెంబడించాలి అనేది నేడు సంఘాన్ని బాధించే విషయాలను పరిష్కరించ లేదు. పెద్దలు ఎలా నడిపించాలి?

రాజులు లేదా నియంతలవలె వారు నడిపించాలా? జనరల్సు లేదా సార్జెంటుగాని నడిపించినట్టు వారు నడిపించాలా? కోచ్చస్ గాని టీచర్స్ గాని నడిపించే విధానంలో ఒకవేళ వీరు నడిపించాలా? తల్లిదండ్రులవలె వారు నడిపించాలా? వారి నాయకత్వాన్ని పోల్చడానికి మరి యితర ఏ నాయకత్వం లేదా?

పెద్దలయొక్క నాయకత్వపు భావన కేవలం బైబిలునుండి మాత్రమే వారు తీసికొన్నట్టయితే, నాయకత్వం "ఎలా" అనే దానిపై దాదాపు అనంగీకారం తక్కువగా ఉండవచ్చు. సమస్య ఏమంటే పెద్దలుగా నియమింపబడిన వారు ఆ పని చేయడానికి తమ సొంత అనుభవాల్లో ఉన్న నాయకత్వపు ప్రాభల్యంతో ప్రవేశిస్తారు. వారు తమ వ్యాపారాల్లోను, సైన్యంలోను, క్రీడా రంగంలోను, లేక వారి కుటుంబాలలోను నాయకులుగా గాని వెంబడించేవారుగా గాని ఉంటారు. వాటిలో ఒక దానిలోగాని, లేక ఎక్కువైన వాటిలోగాని వారు అనుభవంగడించిన పద్ధతులే సంఘంలో వారు ఉపయోగించవలసిన నాయకత్వపు పద్ధతులని వారు అనుకుంటారు.

ప్రాశ్చాత్య ప్రపంచంలో నాయకత్వపు పద్ధతులకు "బిజినెస్ మోడల్" తరచుగా సంఘపు గుణమై యుంటుంది. పెద్దలు "బోర్డ్ ఆఫ్ డైరెక్టర్సుగా," సువార్తికుని "ఛీఫ్ ఎగ్జెక్యూటివ్ ఆఫీసర్"గా పనికి పెట్టుకొని, "బాటమ్ లైన్" గూర్చి అక్కర కలిగి సభ్యులు, డబ్బు, బిల్డింగ్స్ అనే వాటిని చూచుకొంటూ ఉంటారు. వారి ప్రాథమిక పని "కంపెనీ" నిర్ణయాలను చేసికొనడంగా చూస్తారు. పాలసీస్ సిద్ధం చేసి పబ్లిష్ చేస్తారు. అంతకుమించి, వారి "ఉద్యోగులు" ప్రొడ్యూస్ చేయలేకపోతే, వారిని తీసివేస్తారు.

ఇది లేఖనానుసారమయిందా? నాయకత్వం "ఎలాగు" ఉండాలనే దాని గూర్చి క్రొత్త నిబంధన చెప్పేదేమైనా ఉందా? ఈ ప్రశ్నకు జవాబు చెప్పే లేఖన భాగాన్ని మనం చూడకముందు, తప్పుడు ఉద్దేశాలను మనం క్లీయర్ చేయవలసిన అవసరం ఉంది. ఆ తరువాత ఈ పరంపరలో ఈ ప్రశ్నమీద ముందుగా ఏమి చెప్పబడిందో దాన్ని అమల్లోనికి తెద్దాం.

తప్పుడు ఊహలను, లోపమైన నిర్ణయాలను తొలగించుదాం. సార్వత్రిక సంఘం మీద మనకున్న పటాలను ఆధారం చేసికొని, నియంతయొక్క అధికారం పెద్దలకున్నట్టు కొందరు నమ్ముతారు. సంఘాన్ని కుటుంబంతో పోల్చినప్పుడు, కటుంబంలోని తండ్రియొక్క స్థానం స్థానిక సంఘపెద్దలకు యివ్వబడుతుంది; గనుక వారి యిష్టాన్ని స్థానిక సంఘం మీద అమలుపరచే అధికారాన్ని వారు కలిగియున్నారు. దీనికి ప్రతిగా, సంఘాలపై తన ప్రతినిధులనుగా క్రీస్తు పెద్దలను చేశారని మనం చెప్పవచ్చు.

ఈలాటి రీజనింగ్‌లో ఉన్న సమస్య ఏమంటే, బోధించుటకు ఉద్దేశింపబడని సార్వత్రిక సంఘ సిద్ధాంతాలను తీసికొని స్థానిక సంఘం పట్ల వాటిని వర్తింపజేసినట్లౌతుంది. ఈ లైన్ ఆఫ్ రీజనింగును అంగీకరించడమంటే, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంఘం యొక్క ఆర్గనైజేషన్ను గూర్చిన దాని భావాన్ని అంగీకరించినట్లే ఔతుంది.

ఈ పాఠంలో చెప్పిన ఎక్కువ భాగం నాయకత్వం "ఎలా" అనే దానిలో యిమిడి యున్న వాటిని గూర్చినదే. మొదటిగా, నాయకత్వమనేది ఒక వరం అనే వాస్తవం యితరుల కంటే పెద్దలు హెచ్చింపబడ కూడదనే భావాన్ని సూచిస్తుంది. రెండవది, సంఘ నాయకులు "పెద్దలని" పిలువబడడంలో, జ్ఞానయుక్తంగాను, మాదిరిచేతను, ఉపదేశుల చేతను నడిపించవలసిన వారైనట్టు సూచిస్తుంది. మూడవది, పెద్దలు అధ్యక్షులు (బిషప్పులు) పై విచారణకర్తలు అని పిలువబడడంలో, పై విచారణ చేసేవారిని ఉదార స్వభావంతో చూడాలని సలహా యిస్తుంది. నాల్గవది, పెద్దలు కాపరులు (పాస్టర్సు) అని పిలువబడడం, వారు మందను నడిపించాలేగాని తోలకూడదని తెలుపుతోంది. వారు గొర్రెలను ఎరగాలి, గొర్రెలచేత ఎరగబడాలి; వారి మధ్య జీవించుతూ గొర్రెలకు సమీపంగా వారు ఉండాలి. వారి పని గొర్రెల మేలు కొరకైనదైయుండాలి, గొర్రెలకు ఏది అతి శ్రేష్ఠమైనదో దానిని వారు జరిగించాలి (వారికేది మేలైనదో అది కాదు సుమీ.) గొర్రెల కొరకు ప్రాణం పెట్టునంతగా వాటిని ప్రేమించాలి! అయిదవది, లెక్క అప్పగించవలసిన వారుగా, సంఘం యొక్క ఆత్మలను కాయడం వారి బాధ్యతయైయుంది అని చెప్పడంలో ప్రాథమికంగా వారి పని బిల్డింగులు, ప్రోగ్రాములు, లెక్కలు కాదు, కాని వ్యక్తులు అని సూచిస్తుంది!

పెద్దల నాయకత్వం "ఎలాటిదై" యుండాలో 1 పేతురు 5:1-6 బయలుపరచుతుంది:

తోటి పెద్దను, క్రీస్తు శ్రమలను గూర్చిన సాక్షిని, బయలుపరచబడబోవు మహిమలో పాలివాడనునైన నేను మీలోని పెద్దలను హెచ్చరించుచున్నాను. బలిమిచేతకాక దేవుని చిత్తప్రకారము ఇష్టపూర్వకముగాను, దుర్లాభాపేక్షతో కాక సిద్ధమనస్సుతోను, మీ మధ్యనున్న దేవుని మందను పైవిచారణచేయుచు దానిని కాయుడి. మీకు అప్పగింపబడినవారిపైన ప్రభువులైనట్టుండక మందకు మాదిరులుగా ఉండుడి; ప్రధాన కాపరి ప్రత్యక్షమైనప్పుడు మీరు వాడబారని మహిమ కిరీటము పొందుదురు. చిన్నలారా, మీరు పెద్దలకు లోబడియుండుడి; మీరందరు ఎదుటివాని యెడల దీనమనస్సు అను వస్త్రము ధరించుకొని మిమ్మును అలంకరించుకొనుడి; దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును.

దేవుడు తగిన సమయమందు మిమ్మును హెచ్చించునట్లు ఆయన బలిష్ఠమైన చేతిక్రింద దీనమనస్కులైయుండుడి.

పెద్దలు ఎలా నడిపించాలి అనే నిర్దిష్టమైన ప్రశ్నను చర్చించడంలో పేతురు, తొలిగా బయలుపరచిందేమంటే, అపొస్తలుడు (గనుక, సువార్తికుడు) పెద్దకావచ్చు (1 వ.) రెండవది, పెద్దలు నిర్దిష్టమైన పనికి అప్పగింపబడ్డారని అతడు బయలుపరచాడు: వారికి అప్పగింపబడిన మందను కాయడం (2 వ.). గమనించవలసిందేమంటే, మంద వారికి అప్పగింపబడినా, అది "వారి" మంద కాదు. క్రీస్తు "ప్రధాన కాపరి" (1 పేతురు 5:4); అది ఆయన మంద. దేవుడు వారికి అప్పగించిన దానికి వారు కేవలం గృహనిర్వహకులైయున్నారు. మూడవది, వారి పనిని ఎలా జరిగించాలో పెద్దలు చెప్పబడినట్టు పేతురు అన్నాడు (2, 3 వచ.). పెద్దలు ఎలా నడిపించాలో సూచించడానికి గాను అనుకూలము ప్రతికూలములైన మూడు పద ప్రయోగ జంటలు ఈ లేఖన భాగంలో ఉన్నాయి: బలవంతంవలన వారు నడిపింపకూడదు, కాని యిష్టపూర్వకంగా నడిపించాలి; దుర్లాభ అపేక్షతో కాదు, సిద్ధ మనస్సుతో; వారికి అప్పగింపబడిన వారిపైన ప్రభువులైనట్టు కాదు, కాని మందకు మాదిరులుగా. నాల్గవది, వారు తమ పనిని బాగుగా చేసినట్లయితే, పెద్దలు ప్రతిఫలం పొందుతారు (4 వ.). అయిదవది, పిన్నలైన క్రైస్తవులు పెద్దలకు లోబడి యుండాలి (5 వ.). ఆరవది, ప్రతి ఒక్కడు ప్రతి యొక్కని పట్ల దీనమనస్సు కలిగియుండాలి! (5 వ.). ఏడవది, దేవుని యెదుట ప్రతి ఒక్కడు దీనమనస్సు కలిగియుండాలి (6 వ.).

తమకు అప్పగింపబడిన వారిపై పెద్దలు "ప్రభువులై" యుండ కూడదంటే అర్థమేమి? అంటే, నియంతలుగా గాని, అధికారులు లేదా సార్జెంటులవలె గాని నడిపించకూడదని దాని భావం. కొన్ని హద్దుల్లో వారికి అప్పగింపబడిన వారిపైన పరిపూర్ణ అధికారం కలిగియున్న క్రీడలు తర్ఫీదు చేయువారినో, తల్లిదండ్రులుగానో వారు నడిపింప వీలులేదు.

పెద్దలు నియంతలు కాదు! పిన్నలు పెద్దలకు లోబడియుండాలని 1 పేతురు 5:5 చెప్పిన, 6వ వచనం ఒక శిష్యుడు మరియొకనికి లోబడియుండమని చెప్తుంది! మరో విధంగా చెప్పాలంటే, ఒక భావంలో, యౌవనులైన వారిపట్ల పెద్దలు వినయ భావముగలవారై యుండాలి.

పెద్దల నాయకత్వానికి మూలమేది? వారు, మొదట, మాదిరిలైయుండి నడిపిస్తారు (1 పేతురు 5:3). ఇతరులు ఎలాగుండాలో వారు అలా ఉండి; వారు ఏమి చేయాలో

అది చేస్తారు.

రెండవది, ఉపదేశించడంచేతను, సరియైన బోధ బోధింపబడేలా చూడడంచేతను వారు నడిపిస్తారు (అపొ. 20:28; 1 తిమోతి 3:2; 5:17; తీతు 1:9–16). జనులను మార్చడానికి ఉపదేశంలో శక్తి ఉంది. ఉపదేశ మూలంగా కోరిన మార్పులు వచ్చేలా పెద్దలు చూస్తారు.

మూడవది, ప్రేమతో వెంటాడుటచేతను, ఉద్దేశంకలిగించుట చేతను వారు నడిపిస్తారు. క్రొత్త నిబంధన సంఘంలో ఎవరికైనా అధికారమున్నట్టయితే, అది అపొస్తలులకు మాత్రమే. తక్కిన అపొస్తలులకు ఎంత అధికారముందో పౌలుకు కూడా అంతే అధికారముంది. అయినా, తన ఇన్‌ఫ్లూయన్స్‌లో ఉన్న స్థానిక సంఘాలను పౌలు ఎలా ఉపదేశించుతూ ప్రేమతో వెంటాడ జూచాడు. అలాగే పెద్దలు కూడ తమకు అప్పగింపబడిన జనులకు ఉపదేశమందించుతూ, సరియైనది చేయునట్లు వారిని ప్రేమతో వెంటాడాలి.

పెద్దల యొక్క ప్రధానమైన బాధ్యత నిర్ణయాలు చేయడం కాదు. అయినా, సంఘంకొరకు నిర్ణయాలు తీసికొనడానికి వారు పిలువబడ్డారు. ప్రాథమికంగా, రెండు పరిధులలో వారు నిర్ణయాలు చేస్తారు.

ఒక్కసారి అప్పగింపబడిన విశ్వాసపు పరిధిలో కొన్ని నిర్ణయాలు. ఉదాహరణకు, సత్యమే బోధింపబడుతుందా అనే దాని విషయంలో పెద్దలు నిర్ణయం తీసికోవలసి యుంటుంది. వెలుపలనుండి ఒక ప్రసంగీకుని ఆహ్వానించాలా లేదా, సత్యాన్ని బోధించే సువార్తికుని ఉంచాలా తీసివేయాలా అనేవి పెద్దలు ఆలోచించాలి. ఒక విధంగా, సత్యమంటే ఏమో అనే దాని గూర్చి వారు ఏ నిర్ణయం చేయరు. అది వారి కొరకు బైబిల్లో నిర్ణయింపబడింది. విశ్వాస విషయాల్లో, లేక అవసరతలో, కేవలం సత్యమే బోధింపబడేలా జాగ్రత్తగా చూడవలసింది వారి పని.

అభిప్రాయ పరిధిలో యితర నిర్ణయాలు చేయబడతాయి, ఉదాహరణకు, వాహనాలు ఎక్కడ నిలపాలనేది పెద్దలు నిర్ణయించవచ్చు. చాల ఎక్కువగా, వారి నిర్ణయాల్లో ఎక్కువ భాగం అభిప్రాయ పరిధికి... సంబంధించినవే.

అభిప్రాయ పరిధిలో పెద్దలు నిర్ణయాలు తీసికొన్న తరువాత, వారి నిర్ణయాలప్రకారం జనులు నడిచేలా వారికి ఉపదేశించి, ప్రేమతో వారిని వెంటాడడమే. వారి నిర్ణయాలు అంగీకరింపబడేలా ఎక్కువ మందిని వారు ప్రేరేపింపలేకపోయినట్టయితే, కొంతకాలం, ఆ ప్రాజెక్టును మానుకొని, వారి నిర్ణయాన్ని తిరిగి ఆలోచింపవలసినవారై యుంటారు. అభిప్రాయాల విషయంలో గొర్రెలు కాపరులను వెంటాడేలా చేయలేకపోయినట్లయితే, అప్పుడు అది నిష్ఫలము, ఆ మార్గంలో కొనసాగడం నిరాశాజనికమై యుంటుంది.

## ముగింపు

దేవుడు సూచించిన మార్గంలో, దేవుడు వారికి అప్పగించిన పనులను పెద్దలు జ్ఞానయుక్తంగా జరిగించినవారైతే, మరియు క్రొత్త నిబంధనలో బోధింపబడినట్టు సభ్యులు పెద్దలయెడల మసలుకొన్న వారైతే, ఎప్పుడైనా తలఎత్తాయంటే, కఠినమైన సమస్యలు అరుదుగా వస్తాయి.